# బస్‌వరల్డ్ షురూ

- నగరంలో ప్రదర్శన
- నేటి బస్సుల స్థానంలో బ్యాటరీ బస్సులు: డీసీఎం

సాక్షి బెంగళూరు: రాజధానిలో రోజుకి 70 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, కానీ నగర రోడ్లు అంత పెద్ద మొత్తంలో ట్రాఫిక్‌ను తట్టుకునేలాలలేవని ఉపముఖ్యమంత్రి పరమేశ్వర్ తెలిపారు. ప్రయాణికుల కోసం మరింతగా ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. బుధవారం నగరంలోని బెంగళూరు అంతర్జాతీయ ఎగ్జిబిషన్ కేంద్రం (బీఐఈసీ)లో ఎనిమిదో బస్‌వరల్డ్ ఇండియా ప్రదర్శన ప్రారంభమైంది. దీనిని ప్రారంభించిన అనంతరం డీసీఎం మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. బస్ ఆపరేటర్ల అసోసియేషన్ల గురించి మాట్లాడుతూ వారికి పన్ను విధానాలపై సమస్యలు ఎదుర్కొంటున్న విషయం తనకు తెలుసునని, వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కాగా, ప్రదర్శనలో సరికొత్త బస్సులు కొలువుతీరాయి. దేశ విదేశీ కంపెనీలు తమ బస్సులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచాయి. ఈ ప్రదర్శన రెండురోజులు జరుగుతుంది.



ప్రదర్శనలో ఓ ఆధునిక బస్సు